
# ఇల్లు అమ్మబడును

కథ


ఆంగ్లమూలం:
ప్రొఫెసర్ శివ. కె. కుమార్

అనువాదం: ఎ. కృష్ణ

ఇంటి ముఖద్వారం తాళం వేసివుంది. దరిదాపుల్లో కాపలావాడు లేడు. అందువల్ల కొద్దిసేపు వేచివుండవలసొచ్చింది. ముఖద్వారం వద్ద పిల్లి, కుక్క పోట్లాడుకుంటున్నాయి. ద్వారం ఎడమ స్తంభం మీద పిల్లి కూర్చొంది. భయోత్పాతం కలిగిస్తూ తన కుడి పంజాను ఆడిస్తోంది. క్రింద నేలపై కుక్క మొరుగుతోంది. కొద్దినిమిషాల తర్వాత కాపలావాడు పరుగెత్తుకుంటూ వచ్చాడు.

"ఆలస్యమయింది క్షమించండి" అని ఏజంటుతో అన్నాడు. అనుకున్న సమయం కంటె ఎక్కువగా పూజా కార్యక్రమం జరిగినందువల్ల తాను రామ మందిరంలో ఆగిపోయానని చెప్పాడు. తాళం తీసి ఇరువురిని ఇంట్లోకి తీసికెళ్ళాడు. లోపలకి వెళ్తూనే డైనోసార్ లాంటి ఒక మేఘం దిఙ్మండలము నుండి ఏతెంచి మధ్యాహ్న సూర్యున్ని కప్పేసింది. ఇల్లు భయంకరంగా అగుపించింది.

అది ఒకే అంతస్థుగల బంగళా. దాని ముందు పచ్చికలేని లాన్. కొన్ని పగిలిన పూలకుండీలు, ప్రధాన బంగళాకు కుడిపక్క దూరంగా ఒకగది. దానిముందు నిలబడినపుడు తన కస్టమరు శిల్పకళాసంపదను చూస్తున్నట్లు ఏజంటు పసిగట్టాడు.

"సార్, ఇంటి యజమానికి తన భార్యతో ఏదో సమస్య వున్నట్లుంది" అని నవ్వాడు. "అందువల్ల ఈ గదిని విడిదిగా వుపయోగించుకుంటున్నాడు".

"ఒకే ఇంట్లో ప్రత్యేక నివాసమా" ఎగతాళిగా పలికాడు ప్రభాత్.

మిగతా ఇల్లంతా చూసి పెరట్లోకొచ్చి "ముందు భాగంకంటె వెనుక భాగం చిన్నదిగా లేదూ" అన్నాడు ప్రభాత్.

"ఔను స్సార్," ఏజంట్ ఒప్పుకున్నాడు.

"నిజంగా ఈ ఇల్లు వింత ఆకారంగా లేదూ"- సింహం ముఖంలా. ఇది అశుభశకునం, వాస్తు ప్రకారం ఇంటి యజమానికి ఏదైనా ప్రమాదం ముంచుకొస్తుందేమో.

"నీకు మూఢనమ్మకాలపై విశ్వాసం లేదనుకుంటా... తాజ్‌మహల్, ఢిల్లీలోని బిర్లామందిర్ వాస్తు ప్రకారమేమైనా కట్టారా".

"లేదు" గట్టిగా బదులిచ్చాడు ప్రభాత్. "సరే, ఈ ఇంటిని తీసుకోవాలని, కాపలావాణ్ణి వుంచుకోవాలని నిశ్చయించుకున్నా".

ప్రభాత్ మూఢనమ్మకాలపై విశ్వాసంలేనప్పటికి అతని తల్లికివుంది. శ్రీకృష్ణ భగవానుని ఎంతగా విశ్వసిస్తుందో వాస్తును కూడా అంతగా విశ్వసిస్తుంది. ఈ ఇంటిని కొనకూడదని కొడుకుని నమ్మించాలని ప్రయత్నించింది: కాని కుమారుని దృఢవైఖరి చూసి అయిష్టంగానే ఒప్పుకుంది. ఇంటిపీడ తొలగించటానికి శాంతిపూజ జరిపించింది అలాగే కుమారుని వివాహం జరిపించాలనుకుంది. దుఃఖం, విచారం, కల్గించే ప్రేమ వివాహం కంటె పెద్దలు కుదిర్చిన వివాహమే దాంపత్యానందం ఇస్తుందని ఆమె నమ్మకం. కోరుకున్న అమ్మాయి లభ్యమయినందుకు ఆమె కుమారుని వివాహానికి ఒప్పుకుంది. బాగుపడినా, చెడిపోయినా వాడి జీవితమే గదా అనుకుంది. ఆమెకు మాత్రం కుమారునిపై పూర్తిగా ఆధారపడే తన వైధవ్య జీవితమే గోచరించింది.

వివాహం కొన్ని వారాలుందనగా దయారాం ఇంటిని శుభ్రం చేశాడు. ఇంటి ముందు బయలులో చైనా గడ్డిని పరచాడు. పగిలిన పూలకుండీల స్థానే, గులాబీ, క్రోటన్సు, లిల్లీ పూల సిరామిక్ కుండీలనుంచాడు. ఇంటికి పింకు పెయింటింగు వేశాడు. కిటికీలకు రంగు చిత్రాలున్న సిల్కు తెరలను కట్టాడు. వివాహం ఒక సాయంకాలం వైభవంగా జరిగింది. ఆకాశమే నక్షత్ర సముదాయంతో భువికి వివాహ వేడుకలో పాల్గొనటానికి వచ్చినట్లు గోచరించింది. అతిథులు గేటు గుండా వరండాలోనికి వెళ్ళడానికి దారిని ఇంద్రధనుస్సు ఆకారంలో అలంకరించారు. వరండాపై 'Prabhat Weds Swapna' అనే పుష్పాక్షర మాల వేలాడుతోంది. పాత పెండ్లి చీర గట్టు కుని నుదుట కుంకుమ బొట్టు పెట్టుకొని ప్రధాన గుమ్మం ముందు నిలబడింది ముసల్ది. వచ్చే ప్రతి అతిథికి రోజా మొగ్గనందిస్తోంది. కాంపౌండు గోడపై అమర్చిన పెద్ద స్పీకర్లు రాక్ సంగీతాన్ని విన్పిస్తున్నాయి. సన్నాయి వాయిద్యాల మోతలు ప్రభాత్ గుండె సవ్వడులకు అనుగుణంగా మోగనారంభించాయి.

హనీమూన్‌కు అతనికిష్టమైన పర్వత ప్రాంత విడిది., కొడైకెనాల్‌కు స్వప్నను తీసుకెళ్లాడు. హోటల్ రైన్‌బో ఆరవ అంతస్థులో ఒక గదిలో దిగారు. హోటలు యాజమాన్యం వారు వివాహ శుభాకాంక్షల్ని తెలియజేస్తూ "Happy married life"అన్న సందేశంతో ఒకపుష్పగుచ్ఛాన్ని

దరిదాపుల్లో వున్న ప్రతి ఒక్కరితో తన సంతోషాన్ని ప్రభాత్ పంచుకోవాలనుకున్నాడు. గదిలో తనకు సేవ చేసే ప్రతి వైటర్‌కు ప్రతి భిక్షగానికి ఉదా రంగా తన పర్సు తెరచి ఐదో, పదో ఇచ్చాడు. అతనికి అన్ని వేళల్లో మేఘాలపై నడు స్తున్నట్లనిపించింది.


ఏదో దుష్టదేవతకు అసూయాద్వేషాలతో కన్ను కుట్టి వినాశకరమైన పిడుగును వారిపై విసిరింది. తన కమ్మని కల పీడకలగా మారిపోయింది.

సర్వర్‌తో పంపారు. వారి గది అంతా మైసూర్ శాండల్ సువాసనతో స్ప్రే చేశారు.

మొదటి మూడు రోజులు రొమాన్స్ సీరియల్‌లోని ఎపిసోడ్‌ల పరంపరలా గడిచిపోయాయి. ప్రేమికుల పార్కులో సాయంకాలం షికార్లు, రెస్టారెంట్లలో భోజనాలు, సినిమాలతో. రోజంతా గడిచి పోయేది.

దరిదాపుల్లో వున్న ప్రతి ఒక్కరితో తన సంతోషాన్ని ప్రభాత్ పంచుకోవాలనుకున్నాడు. గదిలో తనకు సేవ చేసే ప్రతి వైటర్‌కు ప్రతి భిక్షగానికి ఉదా రంగా తన పర్సు తెరచి ఐదో, పదో ఇచ్చాడు. అతనికి అన్ని వేళల్లో మేఘాలపై నడు స్తున్నట్లనిపించింది.

ఏదో దుష్టదేవతకు అసూయాద్వేషాలతో కన్ను కుట్టి వినాశకరమైన పిడుగు ను వారిపై విసిరింది. తన కమ్మని కల పీడకలగా మారి పోయింది.



దంపతులిరువురు పెరటిలో నున్న ఈతకొలను చూస్తు గాజు కిటికి వద్ద టిఫిను చేయటానికి కూర్చున్నారు. అనుకోకుండా స్వప్న కత్తితో ఆమ్లెట్ కత్తి రిస్తూ అడిగింది.

"మీ అమ్మ మనతోనే వుం టుందా? కుక్క కూడానా? కుక్క లంటే నాకు అసహ్యమని చె ప్పాలను కున్నా" అంది స్వప్న.

కత్తిలాంటి ఆమె మాటలు రక్తం స్రవించునట్లు ఆతని గుండెను బాగా గాయపరచాయి. దిగ్భ్రాంతి నొంది నోటమాటలు రాలేదు. దారిలేని సొరంగంలోనికి అత న్ని తోసినట్లు భావించాడు. ఆమె ముఖాన్ని తదేకంగా తిలకించసాగాడు. కనురెప్పలకు కాటుక అద్దలేదు. బుగ్గ లకు గులాబీల పొడి పట్టించలేదు. తల దువ్వుకోలేదు. అతనికి అర్థం కాని వింతజంతువనుకున్నాడు. తాను వివాహమాడిన భార్య అసలు రూపం తన ముందే గోచ రించింది. విధవరాలైన తల్లిని బహిష్కరించలేనని చెప్పాలను కున్నాడు. ఆమెకు అతనొకడే కుమారుడు. ఆమె జీవితం అతనిపైనే ఆధారపడింది. వంట గదిలోకి పనిమనిషిని పం పించేది కాదు. కుమారునికి తనే వంట చేసేది. ఇరువది ఏనిమి దేండ్లు వచ్చినా ఇంకా చిన్న పిల్లవాణ్ణిగానే భావించేది. వాడికి తల్లి ప్రేమాభిమానాలు అవసరం.

కుక్కను చుట్నీ అని పిలిచేవాడు. అతని జీవితానికి అదే తోడు ఆత్మబంధువు, దాని నుండి నిశ్శబద్దతను, మౌనంగా వుండటాన్ని నేర్చుకున్నాడు. చుట్నీ తన శక్తి వృథా చేసేది కాదు. మాటలు లేకనే, దాని గోధుమ రంగు కళ్ళలోకి జూస్తూ గంటల తరబడి మాటాడే వాడు.

భగవంతుడు మనిషితో కుక్క ద్వారా మాటాడుతాడని, తన దివ్య రహస్యాలన్ని అందులో ఇమిడ్చాడని అతని నమ్మకం. ఆశ్చర్యపడ వలసిందేమంటే, కుక్కకు మాట్లాడే శక్తిని ఇవ్వకపోవడమే. లేకున్న అది సృష్టి రహస్యాన్ని ఛేదించి వుండేది.

ప్రభాత్ తన జీవితం మూణ్ణాళ్ళ ముచ్చట కాకూడదనుకున్నాడు. సంసారం నాశనమవకుండా ఏదో చేయాలనుకున్నాడు. విడాకులిస్తే అణువిస్ఫోటనంలా తన జీవితం మరుభూమిగా మారుతుందని తనంత తాను తమాయించుకున్నాడు. తిరిగి మాటాడుతుంటే తెగిన వీణాతంత్రిలా గొంతు బొంగురుపోయింది. దీన్ని ఎలాగో పరిష్క రించాలి.

ఇంటికొచ్చి అమ్మతో తన బాధను ఏకరువు పెట్టాడు. తల్లిముఖం వివర్ణమైంది. కళ్ళలో నీరుబుకింది. తన ముందున్న ఖాళీ గోడను చూస్తూ, ఆలోచనలో పడింది. తర్వాత మంద్ర స్వరంతో చెప్పింది.

"నీ భార్యకు చెప్పు. రేపు ఉదయం నేను అల హాబాదులో నున్న సుశీల దగ్గర కెళుతున్నా. చుట్నీని ఏమి చేస్తావురా?" అంది ప్రభాత్ తల్లి.

"నా స్నేహితుడు సుధీర్‌కు అప్పచెప్పాలి. వానికృాడ కుక్కలంటే భలే యిష్టం. సాయంకాలం ఆఫీసు నుండి వచ్చేట ప్పుడు దాన్ని చూడవచ్చు. మరి నిన్నో!?" అని కళ్ళు చెమర్చగా రెండు చేతులతో ముఖాన్ని కప్పుకున్నాడు.

"ఊరుకో నాయనా!" అంటు తల్లి ఓదార్చింది. మరుసటిరోజు తల్లి స్టేష నుకు వెళ్లటానికి టాక్సీ వచ్చింది. అత్త కు వీడ్కోలివ్వటానికి కూడా స్వప్న ముందుకు రాలేదు.

సుధీర్ ఇంట్లో ఒకటి రెండు గంటలు గడపడం ప్రభాత్‌కు సర్వసాధారణమైం ది. సాయంకాలం చుట్నీ అతని కోసం ఆసక్తిగా ఎదురుచూసేది. అది వారి రహస్య సమావేశం. ప్రభాత్ గేటు వద్ద కనిపించగానే వెంటనే అతని పైకెగిరేది. అతని చేతులను, పాదాల ను నాకేది. ప్రభాత్ స్పందిస్తూ దాని మెడ మూపుపై ముద్దిడుకునేవాడు. తన వేళ్ళతో దాని శరీరమంతా నిమిరే వాడు. ప్రతిరోజు సాయంకాలం ప్రభాత్ ఆఫీసు నుండి ఎందుకు ఆలస్యంగా వచ్చేది స్వప్నకు తెలియదు. పనివత్తిడి వల్లేమో అనుకునేది.

తల్లిని, చుట్నీని విడిచి వెళ్ళడమనే బాధ తన శక్తినంతా కబళించినట్లు భావించాడు. ప్రతి రాత్రి బెడ్‌రూము నుండి ముందు గదికొచ్చి రాకింగ్ ఛైర్‌లో గంటల తరబడి ఊగుతూ వుండేవాడు. వారాంతా లలో ప్రతి చిన్న విషయానికి స్వప్న కోపగించుకునేది.

గుడ్లను అతిగా ఉడకబెట్టారనో,

పాలు చెడిపోయాయనో, గేటు ముందు భిక్షగానిపైనో, అంగడి నుండి ఆలస్యంగా వచ్చే దయారాంపైనో విరుచుకుపడేది.

ఒక రాత్రి రాకింగ్ ఛైర్‌లో ఊగుతున్నపుడు దయారామ్ గది లోకి తొంగిచూసి యజమానిని జాలిగా చూశాడు తటపటా యిస్తూ.

"సార్, టీ గాని కాఫీ గాని తీసుకుంటారా!" అడిగాడు రామ్.

"వద్దులే" అన్నాడు ప్రభాత్.

సార్ మిమ్మల్ని ఇలా చూడటం నా గుండెను నులిమేసినట్లుంది.

ప్రతిరోజు ఇదే దృశ్యమే ఈ గదిలోనే చూసేవాడు. ఇంతకు ముందున్న యజమాని అతని భార్య కుక్కల్లా పోట్లాడుకునే వారు. కాని మీరు చాలా మర్యాదస్థులు ఓర్పు గలవారు.

ప్రభాత్ విని కనుబొమలు చిట్లించాడు.

ఒక రాత్రి కుర్చీలో కూర్చొని ఆలోచన దొంతరలలో మునిగి పోయాడు. ఎప్పుడు తెల్లవారిందో తెలియదు. కోడి మూడు సార్లు కొక్కొరోకో అని కూసింది. ఆ కూత అతనిని ఏదో పని చేయమని పురమాయించినట్లుంది. బోధివృక్షం క్రింద జ్ఞానోద యం పొందిన బుద్ధునిలా ప్రభాత్ గది నుండి బయటకెళ్ళాడు. లాన్ అంతా రోజా, క్రోటన్ పూల సువాసనలతో నిండింది. బాధల సుడిగుండం నుండి బయటపడే మార్గం విడాకులొక్కటే అని స్వగతించాడు. స్వప్నకు ఈ విషయం ప్రతిపాదించగా ఆమె వెంటనే ఒప్పేసుకుంది. కాని, ఒక షరతు. ఈ ఇంటిని వదులుకోవాలి అని చెప్పింది. స్వేచ్ఛకోసం తన అంగీకారాన్ని తెలిపాడు ప్రభాత్.

ఇంటిని వదులుకొని ఒక అపార్టుమెంటును అద్దెకు తీసుకున్నా డు. తల్లి, చుట్నీలతో నివసించనారంభించాడు. చుట్నీ వరండా లో కాపలా కాయకుండ యజమాని గదిలోనే నిద్రించేది. ఎక్కడ వదలి వెళ్తాడేమోనని అనుకునేది.

ఆక్టోపస్ టెంటకల్స్‌లా పాత ఇల్లు అతని మదినుండి వైదొలగ లేదు. నేరం చేసినవాడు నేరం చేసిన చోటుకు వచ్చినట్లు పాత ఇంటిని చూడాలన్న కోరిక కలిగింది. పాత ఇంటిని సమీపించా డు. బీడి తాగుతున్న దయారాం యజమానిని గుర్తు పట్టాడు.

"ఎలాగున్నావు దయారాం?" అడిగాడు ప్రభాత్.

"ఫరవాలేదు సార్",

"మేడమ్ ఈ ఇంటిని ఒక కొత్త జంటకు బాడుగకు ఇచ్చింది. కొత్త యజమాని ఎప్పుడు పొగతాగుతూ దగ్గుతుంటాడు. తలపై వెంట్రుకలన్ని · వూడిపోయాయి. ఆహారం ముట్టడు. డాక్టర్, కాన్సర్ అని చెప్పినట్లు నేవిన్నా".

భార్య అతన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. అదే అతని బాధ. అతనేమో పడకపై మూలుగుతుంటే ఆమేమో షికార్లు చేసేది. ఒక రాత్రి ఎవరో ఆమెను గేటువద్ద వదలిపోయేడు. ఆమె తన కాళ్ళపై నిలబడలేకపోతోంది. బాగా తాగినట్లుంది. ఏకరువు పెట్టాడు దయారాం.

"సిగ్గుచేటు" అన్నాడు ప్రభాత్.

ఆ తరువాత అతన్ని హాస్పిటల్‌లో చేర్చారని, వెంటనే చనిపో యాడని విన్నాడు ప్రభాత్.

"సార్ అపుడపుడు భయమేస్తోంటుంది. ఈ ఇంటి వల్లనే మో".

"రామభక్తునివి గదా, నీకేమీ జరగదులే దయారాం!" ఓదార్చాడు ప్రభాత్.

రెండు వారాల తర్వాత ఒక సాయంవేళ ఆ ఇంటిముందు నిలబడ్డాడు. ఇల్లంతా చీకటిగా వుంది వరండాలో ఒక చిన్న బల్బు వెలుగుతోంది. ఇంట్లోకి తొంగిచూశాడు. ఇంటికున్న కళ లేదు.

"దయారాం ఎక్కడ?"

చీకటిలో ఒక చిన్న బోర్డు గేటు ముందు ఎడమ స్తంభానికి వేలాడుతోంది. దాని కింద "ఇల్లు అమ్మబడును, సింహం ముఖం- జాగ్రత్త" అని ఎవరో దాని కింద బొగ్గుతో రాశారు.


ఆధునిక దంత వైద్యం





ప్రొఫెసర్ డా॥ పి.వి. పార్థసారథి, డా॥ కె.యం. సుమలత



నవ్వినప్పుడు ఎత్తుపళ్ళు, పళ్ళ మధ్య సందులతో ఎంతో వికారంగా కనిపించేవి. నలుగురిలో కలవడమే మానేశా!



కేవలం రెండురోజుల్లో నా పలువరుసను అందంగా మార్చేశారు. ఇపుడెంతో హాయిగా నవ్వగల్గుతున్నా.

పార్థ దంత వైద్యశాల & రీసర్చి సెంటర్

RTC బస్టాండ్ వెనకాల, శ్రీనివాసం కాంప్లెక్స్ ఎదురుగా, పెద్దకాపు లే ఔట్, తిరుపతి.

ఫోన్: 0877-2250555, 2250105

త్వరలో...

స్కిల్ స్పెక్ట్రం కాంప్లెక్స్, టి.టి.డి. కళ్యాణమండపం ప్రక్కన, లిబర్టీ సెంటర్, హిమయత్‌నగర్, హైదరాబాదు

ఫోన్ : 55991010 సెల్ : 93464 42644

★ మరిన్ని వివరాలు / మీ సందేహాలకు www.partha.org చూడండి ★